జాతీయ తెలుగు దినపత్రిక



ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం | 28 | జూలై | 2025 | పేజీలు : 9

## స్థానిక ఎన్నికల కోసం

# ఆశవహుల హడావుడి

### ఎన్నికల కోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న గల్లీ లీడర్స్

చింతపల్లి జూన్ 25 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.స్థానిక సమరం కోసం నోటిఫికేషన్స్ రాకకోసం గ్రామాల్లో ఆశవాహులు ఎదురు చూస్తున్నారు.అయితే గత ఏడాది జనవరి 31న తేదీతో పంచాయతీల సర్పంచ్ లా పదవికాలం ముగిసి 19 నెలలు గడుస్తున్న ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడింది.దీంతో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్న అభివృద్ధి మాత్రం కుంటుబడ్డాయి.దీంతో గ్రామాల్లో స్థానిక ఎన్నికలలో నిలబడడం కోసం కొందరు ప్రజల మెప్పుకోసం తోచినట్టుగా అభివృద్ధిలకు శ్రీకారం చూడుతున్నారు.ముఖ్యంగా ప్రధాన పార్టీలో గల్లీకో లీడర్ ముందుకోస్తున్నాడు.ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అటు బిఆర్ఎస్ నాయకులతో పాటు వామపక్ష లీడర్లు కూడా మేమున్నామంటూ గ్రామల్లో జోరుకు ప్రచారం చేసుకుంటున్నారు. చింతపల్లి మండలంలోని మొత్తం 34 గ్రామ పంచాయతీలకు 15 నుండి 20 పంచాయతీలో మాత్రమే రిజర్వేషన్లు మారనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.మిగతా గ్రామపంచాయతీలో ఒకే క్యాటగిరికి సంబందించిన

మిగతా 2లో..




## నియోజకవర్గం సంక్షేమానికి కృషి



**తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తాను..**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

దేవరకొండ, జులై 27 (ప్రజాజ్యోతి) ఆదివారం నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం, పోలేపల్లి లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్సి,ఎస్ టిసబ్ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతే కాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత తమదేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని

మిగతా 2లో..

# ఉధృతంగా కృష్ణా నది



నాగార్జునసాగర్ జులై 27 (ప్రజా జ్యోతి) : ఎగువన ఉన్న జూరాల శ్రీశైలం ప్రాజెక్టులు నిండుకుండలా మారడం తో వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు విడుదల చేస్తున్నారు.ఆదివారం మధ్యాహ్నం సమయానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 92,976 క్యూసెక్కుల మేర వస్తుండడంతో ప్రాజెక్టులో నీటిమట్టం 582. 30 అడుగులకు చేరుకుంది.టీఎంసీలలో 289.6485 లుగా ఉంది.ఎగువన ఉన్న జూరాల,శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి వరద నీరు మరో మూడు నాలుగు రోజులు వచ్చే అవకాశం ఉండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉందని సాగునీటి అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం రోజుకు సుమారు 8 టిఎంసిల నీరు వస్తుండడంతో మూడు రోజుల్లో ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.మరో 29 టీఎంసీలు నీరు వచ్చే అవకాశం ఉండడం కారణంగా 586 అడుగులు చేరుకోగానే క్రెస్ట్ గేట్ల ఎత్తివేత కు అధికారులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**22 రోజుల్లో 161 టీఎంసీల నీటి రాక**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణా పరివాహక ప్రాంతంలో భారీ వరద నీటి కారణంగా ఎన్నడూ లేనంతగా జులై నెలలోనే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. గత సంవత్సరం ఆగస్టులో క్రస్ట్ గేట్లు ఎత్తిన అధికారులు భారీ వరద నీటి కారణంగా ఈ నెలాఖరులోనే క్రస్ట్ గేట్ల ఎత్తివేతకు రంగం సిద్ధం చేస్తున్నారు.గత 22 రోజుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 161 టీఎంసీలు నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది.కాగా ఇప్పటికే కుడి ఎడమ కాలువలకు సాగునీటి విడుదల తో పాటు జల విద్యుదుత్పత్తి కోసం నీటిని ఉపయోగిస్తున్నారు.కాగా మొత్తం 33 వేల 719 క్యూసెక్కుల నీటిని అవుట్ ఫ్లో గా విడుదల చేస్తున్నారు. రోజుకు సుమారు ఎనిమిది టిఎంసిల నీరు వస్తుండడంతో మూడు టీఎంసీలపైగా

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల కోసం ఆశవహుళ హడావుడి

మొదటి పేజీ తరువాయి...



కులాలు ఉండటంతో ఎలాంటి మార్పు ఉండదని ఆయా గ్రామాల లీడర్లు బల్లగొట్టి చెపుతున్నారు.అయితే అసెంబ్లీ ఎన్నికల కంటే స్టానికి ఎన్నికలే రసవత్తరంగా జరుగుతాయానీ ప్రచారం జరుగుతుంది.ఇప్పటికే కొందరు లీడర్లు లోలోపల ఓటర్లను మభ్యపెడుతూ వాళ్లకు అవసరమైన చిన్నచితక పనులు చేసిపెడుతూ ఆకట్టుకుంటున్నారు.అయితే రిజర్వేషన్లు ఎటు తెలకపోవడంతో అయోమయంలో పడ్డారు.కొంతమంది లీడర్లు మాత్రం ఏకభిప్రాయంతో ఉన్నారు.పోటీలో పార్టీలు సహకరించక పోయిన అనుకునే విదంగా టికెట్ ఇవ్వకపోతే పార్టీలు మారుతామని లేదా పార్టీలకు సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తామని హెచ్చరిస్తున్నారు.తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక మొదటిసారిగా అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతుంది.ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో దాదాపు ఈ పథకాలు ప్రజలకు అందినట్లు ప్రచారం.కానీ చింతపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రభుత్వనీకి మచ్చ తెస్తున్నారు కొందరు గల్లీ లీడర్స్.15 నుండి 20 గ్రామపంచాయతీలు మినహిస్తే మిగతా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు గందరగోళంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.కొందరు స్థానిక నాయకుల పనితనంతో అధిష్టానికి తలనొప్పిగా మారినట్లు గుసగుసలు వినిపిస్తున్నారు.ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందాలని ఎమ్మెల్యేలలు,మంత్రులు చెపుతుంటే కొందరి నాయకుల పనీతిరు భిన్నంగా ఉంది. గ్రామంలో ఉన్న కొందరి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని భీష్మించుకు కూర్చున్నారంటా. దీంతో ఇలాంటి నాయకుల మీద గ్రామాల్లో వెతిరేకత ఉపందుకుందంట.

## ఉధృతంగా కృష్ణా నది

మొదటి పేజీ తరువాయి...

సాగు,తాగు,జల విద్యుదుత్పత్తి కేంద్రాల ద్వారా ఉపయోగిస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో గత ఆరు సంవత్సరాలుగా ప్రాజెక్టు ప్రతి ఏటా గరిష్ట స్థాయి నీటిమట్టాలకు చేరుకోవడం రైతులకు శుభసూచకంగా మారింది. అంతేకాకుండా విద్యుదుత్పత్తి పూర్తిస్థాయిలో చేస్తుడడంతో కొరతను అధికమిస్తున్నారు.

**మరో రెండు రోజుల్లో సాగర్ ప్రాజెక్ట్ క్రీస్ట్ గేట్ల ఎత్తివేత..?**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా తయారు కావడంతో మరో రెండు రోజుల్లో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తే అవకాశం ఉండడంతో పర్యాటకుల రాక ప్రారంభం కానుంది. ప్రతి ఏటా క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలో కృష్ణమ్మ అందాలను చూసేందుకు హైదరాబాద్ తో పాటు రెండు రాష్ట్రాల నుండి పర్యాటకులు అధిక మొత్తంలో వచ్చే అవకాశం ఉందని పర్యటక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రకృతి రమనీయ అందాలను వీక్షించేందుకు సాగర్ ప్రాజెక్టు పరిసరాల్లో పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.ఏది ఏమైనా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో సాగర్ కుడి, ఎడమ కాలువల ఆయకట్టుకు రెండు సీజన్లకు సాగునీరు వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# నియోజకవర్గం సంక్షేమానికి కృషి

మొదటి పేజీ తరువాయి...

విధంగా కులగణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు. స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డులలో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్య మిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవర్గాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి సభ్యులు శంకరనాయక్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1800 కోట్ల రూపాయలతో డిండి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని, భూ భారతి, బిసి కులగనన, చేపట్టామని, దేవరకొండ లాంటి వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని, అయితే చనిపోయిన వారి పేర్లను రేషన్ కార్డులో నుండి తొలగించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చెప్పాలని కోరారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో చౌకధర దుకాణా డీలర్లు పారదర్శకంగా ఉండాలని ,ఈ విషయంలో ఎలాంటి ఆరోపణలున్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలతో కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలు పొందేందుకు ,ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 62155 కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, అంతేకాక 80201 మందిని రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, అటవీ భూముల సర్వే తదితరాల వల్ల భూ సమస్యలు తీరే అవకాశం ఉందని తెలిపారు దేవరకొండ ఆర్డి ఓ రమణరెడ్డి మాట్లాడారు జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డి డి శైలజ ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు మార్కెట్ కమిటీ చైర్మన్ లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు సమాచార శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివిధ ప్రభుత్వ పథకాలపై ఇచ్చిన ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

## పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

స్కూటీ పై తిరుగుతూ...
పనులు పర్యవేక్షిస్తూ...!
దృష్టి సారించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జులై 27,(ప్రజాజ్యోతి) : తెలతెలవారుతుండగా... పట్టణ పారిశుద్ధ్య పనుల్లో బిజీగా ఉన్న కార్మికుల చెంతకు నల్లటి స్కూటీపై ప్రత్యక్షమయ్యారు..స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). దగ్గరుండి పనులను పరిశీలిస్తూ... కార్మికుల నుండి వివరాలు రాబడుతూ.... చేపట్టాల్సిన పనులపై ఆదేశాలిస్తూ కార్మికులతో మమేకమైపో యారాయన.పనులు చేస్తున్న కార్మికులతో పాటు ఎమ్మెల్యేను చూసిన పట్టణ ప్రజలు పారి శుధ్యం పై ఆయన నిబద్ధతకు హర్షం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ పట్టణ పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే బత్తుల ఆదివారం స్కూటీ పై ప్రయాణిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహించే శానిటేషన్ పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షించారు. వర్షాకాలం పట్టణంలో శుభ్రతను మెరుగుపరిచేందుకు పారి శుద్ధ్య కార్మికులు చెత్త తొల గింపు,వ్యర్థాల నిర్వహ ణపై చర్యలు చేపట్టాలన్నారు. మురుగు కాలువలు నీట్‌గా ఉంచి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా,ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, హాస్పిటళ్ల ఆవరణల్లో పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ చల్లాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరిం చారు. పారిశు ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి,పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక కార్యాచ రణ-రూపొందించాలని అధి కారులను ఆదేశిం చారు. స్వచ్ఛ మిర్యాలగూడ కోసం ప్రతి ఒక్క రూ పాటుపడా లని ఆయన కోరారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఘన స్వాగతం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి



మల్లేపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు మల్లెపల్లి పట్టణ కేంద్రంలో మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం వలికారు. దేవరకొండ పట్టణంలోని అవుసలి బజార్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను నల్గొండ జిల్లా ఇంచార్జ మంత్రి, ఎస్టి, ఎస్సీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారితో కలిసి శంకుస్థాపన చేసేందుకు మల్లేపల్లి నుంచి దేవరకొండ వెళ్తున్న శుభసందర్భంగా మల్లేపల్లి మండల కేంద్రంలో మల్లేపల్లి మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు,మాజీ వార్డ్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్టు

ఒరిస్సా రాష్ట్రంలోని పూరి ప్రాంతం నుండి
గంజాయి కొనుగోలు
గంజాయి సేవించడంతోపాటు
ఇతరులకు విక్రయిస్తున్న వైనం

అనంతగిరి, జులై 27 (ప్రజాజ్యోతి) : అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామ శివారులోని వెంచర్లో ఒక వ్యక్తి నిషేధిత గంజాయిని సేవిస్తుండగా ఆదివారం అనంతగిరి పోలీసులు అరెస్టు చేశారు అనంతగిరి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తమ్మర బండ పాలెం గ్రామ శివారులోని ఓ పెట్రోల్ బంకు పక్కనే ఉన్న వెంచర్లో గంజాయిని విక్రయిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ నవీన్ కుమార్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి షేక్ వేనాజ్ పాషా అనే వ్యక్తి గంజాయి సేవిస్తుండగా పట్టుబడి చేశారు నిందితుడు వద్ద నుండి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు ఈ మేరకు నిందితుడిని పోలీసులు విచారించగా కోదాడ పట్టణం తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు నిందితుడు కోదాడ పట్టణంలో తన తండ్రి చాంద్ నిర్వహిస్తున్న ఓ వెల్డింగ్ షాప్ లో పనిచేస్తూ ఒరిస్సా రాష్ట్రం పూరి సమీపంలోని గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు తను గంజాయి సేవించడంతోపాటు ఇతరులకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్టు తెలిపారు. ఈ మేరకు వేనాజ్ పాషా పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు గత సంవత్సరంలో కూడా నిందితునిపై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో గంజాయి కేసు



నమోదైనట్లు తెలిపారు. కాగా ఈ కేసును కోదాడ రూరల్ సీఐ జి రజిత రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు దాడులలో అనంతగిరి ఎస్ ఐ నవీన్ కుమార్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మత్తు పదార్ధాలను నిర్మూలిద్దాం

- భవిష్యత్తును కాపాడుకుందాం
- ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకర్
- ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌లో మత్తుపై అవగాహన సదస్సు



నాగార్జునసాగర్, జులై 27 (ప్రజాజ్యోతి) : మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకం అన్నారు, ఆదివారం మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని పర్యాటకులకు అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ మత్తు పదార్ధాలు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మత్తు బారిన పడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనువిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తాను జాతరలు ఉత్సవాలు వారాంత సంతలలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవు రోజులలో మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తుంటాం ఇప్పటివరకు మాదకద్రవ్యాల పట్ల 150 అవగాహన సదస్సు నిర్వహించాను,నేటి సమాజంలో రోజురోజుకూ మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పెడతోవ పడుతున్న యువతకు సరైన సందేశం అందించాలి,ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత యువత మన దేశంలో ఉంది.కానీ నేటి ఆ యువత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్ధాలకు బానిసై మహిళలపై అత్యాచారాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ పెడతోవ పడుతోంది.అగ్నికి ఆజ్యం తోడైనట్లు పెరుగు తున్న నిరుద్యోగం యువతను పక్కదారి పట్టిస్తోంది.గొప్పగొప్ప ఉన్నత చదువులు చదువుకున్న వారు,తెలివైన విద్యార్థులు చదువు అనంతరం డబ్బులు కోసం మత్తు పదార్ధాల రవాణాకు పాల్పడుతున్నారు.ఆ క్రమంలోనే వాటిని సేవించడానికి అలవాటు పడుతూ తమ జీవితాలను,ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు.పాఠశాల స్థాయి విద్యార్థుల చేతుల్లో కూడా చాక్లెట్ వచ్చి చేరినంత సులువుగా గంజాయి వచ్చి చేరుతుంది.ఇలాంటి వాటి పట్ల యువత అప్రమత్తంగా ఉండి తమ జీవితాలను కాపాడుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పర్యాటకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మజాహర్



కోదాడ టౌన్, జూలై 27 (ప్రజాజ్యోతి) : తెలంగాణ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన మహమ్మద్ మజాహర్ నియామకం అయ్యారు. ఆదివారం మజాహోర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు నియామక పత్రాన్ని అందించారు. మజాహోర్ గత పది సంవత్సరాలుగా స్ఫూర్తి యువజన సంఘ అధ్యక్షుడిగా జిల్లా స్థాయిలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ కోదాడ నియోజకవర్గంలో అనేక సమస్యల మీద పోరాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి చేస్తున్న సేవలకు గాను గుర్తించి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనను నియమించిన రాష్ట్ర కమిటీ అనంతుల మధుకు జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కమిటీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్**



మునగాల, జులై 27 (ప్రజా జ్యోతి): యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిలసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఓ కంట కనిపెడుతుండాలని సూచించారు. ఖాళీగా తిరగడం వలన వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు మార్గాల వైపు వెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్ధాలు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటుపడితే కుటుంబాలు వీధిన పడుతాయని తెలిపారు. పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండటమే కాకుండా.. వారికి సాధ్యమైనంత వరకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.

## ఏడాది క్రితం అదృశ్యమైన వ్యక్తి ప్రత్యక్షం

**ఇతర దేశానికి వెళ్లిన వ్యక్తిని ఇండియాకు రప్పించిన వైనం**
**ఆచూకీ కోసం పోలీసులు ఆరు నెలల కష్టం**
**అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి**
**అడ్రస్ కనుక్కొన్న ఎస్ఐ నరేష్**

గరిడేపల్లి, జూలై 27 (ప్రజాజ్యోతి) : ఏడాది క్రితం అదృశ్యమైన వ్యక్తిని ఆరు నెలల పాటు కష్టపడి గరిడేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బృందం సంబంధిత వ్యక్తి ఆచూకీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కుతుబ్ షాపురంలో జరిగింది.స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కుతుబ్ షాపురం గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదులు కోదాడలో నివాసం ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఏడాది క్రితం భార్య అత్తమామలతో గొడవ జరిగి భార్యని విభేదించి కుతుబ్ షాపురం గ్రామంలో ఉంటున్నారు. అక్కడ నుంచి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ఇతర రాష్ట్రాలకు సమీప దేశాల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తున్నాడు.ఈ క్రమంలో మరోసారి భార్య అత్తమామలతో గొడవ జరిగి ఎవరికి చెప్పకుండా లారీలో లోడును దించేందుకు భూటాన్ దేశానికి వెళ్లి అతను అక్కడే ఉండిపోయి లారీని మరో డ్రైవర్ తో పంపించాడు. తరచూ లారీ లోడ్లు తీసుకుని భూటాన్ పరిసర ప్రాంతాలకు వెళ్తుండడంతో అక్కడ వ్యక్తులతో పరిచయమైంది. దీంతో వారి సహకారంతో అక్కడ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవనం సాగించాడు.భర్త కనిపించకపోవడంతో భార్య ఆస్మా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఫిర్యాదు చేసింది.పోలీసులు షేక్ జాన్ సైదులు పై మిస్సింగ్ కేస్ నమోదు చేశారు.ఇక అక్కడి నుంచి జాన్ సైదులు సమాచారం కోసం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆరు నెలలుగా కష్టపడ్డారు.సదరు జాన్ సైదులు నెలకు ఒక సిమ్ మారుస్తుండటం,భూటాన్ దేశంలో సెల్ పనిచేయకపోవడంతో ఆచూకీ కనుగొనడం కష్టతరంగా మారింది.

ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం



ఆధారంగా గరిడేపల్లి ఎస్సై చాకచక్యంగా జాన్ సైదులును ఇండియాకు రప్పించారు.గత 20 రోజుల క్రితం జాన్ సైదులు హైదరాబాద్ కు చేరిన విషయం గుర్తించిన ఎస్సై నరేష్ అతని కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు.ఇక హైదరాబాదులో అతని ఆచూకీ కోసం తమ సిబ్బందితో గాలించి ఎట్టకేలకు పట్టుకుని గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు.జాన్ సైదులు కుటుంబ సభ్యులు, భార్య ఆస్మా,సోదరులు ఎస్.కె జానీ బాబాను పిలిపించి వారికి అప్పగించినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. కాగా ఎస్ఐ చలి కంటి నరేష్ తో పాటు గరిడేపల్లి పోలీస్ సిబ్బంది నగేష్,విష్ణు, వెంకటేశ్వర్లు ఈ కేసులో కీలక పాత్ర పోషించారు.

**29న జరిగే సిపిఎం సమావేశం**

## జయప్రదం చేయాలి

**సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్**



ఆలేరు, జూలై 27 (ప్రజా జ్యోతి) : ఈ నెల29న చౌటుప్పల్‌లో జరిగే జిల్లా స్థాయి విస్తృత సమావేశం ను విజయవంతం చెయ్యాలని సీపీఎం జిల్లా నాయకుడు ఎంఏ ఇక్బాల్ పిలుపు నిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణములో విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకత్వం పాల్గొని, పార్టీలోని కార్యక్రమాలపై సమీక్ష చేసి భవిష్యత్తు ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఆయన వెంట నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్, గనగాని మల్లేష్, బోప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, చెక్క పరుశరాములు, వడ్డేమాన్ విప్లవ్ తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకూ నిలిచిపోయిన జీతాలు

**మూడు నెలల నుంచి జీతాల్లేవ్..**
**మున్సిపల్ సిబ్బంది ఆవేదన**




నాగార్జున సాగర్, జులై 27 (ప్రజాజ్యోతి) : నందికొండ మున్సిపాలిటీ,లోని మూడు నెలల నుంచి మున్సిపాలిటీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి.గత మూడు నెలల నుంచి నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేసే మున్సిపాలిటీ సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోవడంతో తాము ఏ విధంగా జీవించాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.నడుం వంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి రోజు పనులు చేస్తున్నామని,ప్రభుత్వానికి తమ జీతాల గురించి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే దిక్కులేకుండా పోయాడన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.తాము ఏండ్ల నుంచి పనిచేస్తున్నా పర్మినెంట్ చేయడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమకు పెండింగ్ ఉన్న 3 నెలల జీతాలను వెంటనే ఇవ్వాలని మున్సిపాలిటీ సిబ్బంది కోరుతున్నారు.

## జెవినగర్ కాలనీ అభివృద్ధికి కృషి


**నూతన అధ్యక్షులు సీత లక్ష్మణ్**



భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి) : పట్టణంలోని జెవి నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతన అధ్యక్షులు సీత లక్ష్మణ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జెవి నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా సీత లక్ష్మణ్ గౌరవ అధ్యక్షులు కేసారం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు విడెం విష్ణు ప్రధాన కార్యదర్శి రచ్చ వినోద్ సహాయ కార్యదర్శి భోగ మార్కండేయ కోశాధికారి పున్న నవీన్ కార్యవర్గ సభ్యులు భోగ సురేష్ రాపోలు బాలసుబ్రమణ్యం తడక మధు తాట శ్రీహరి దొడ్డమోని హరినాథ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంధకారంలో పట్టణ వీధి దీపాలు

**పైలాన్ పోస్ట్ ఆఫీస్ మీదుగా**
**పిల్లర్ రహదారుల వెంట వెలగని వీధి దీపాలు**
**అంధకారంలో కాలనీలు..**



నాగార్జునసాగర్ జులై 27 (ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో వీధి దీపాలు లేక కాలనీలు అంధాకారంలో ఉన్నాయి.గత కొంత కాలంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వీధి దీపాల నిర్వహణ,మరమ్మతులు చెయ్యకపోవ డంతో వెలుగని వీధి దీపాలు,ఆదివారం పైలాన్ కాలనీ లో పోస్ట్ ఆఫీస్,ప్రభుత్వ మోడల్ హై స్కూల్,పిల్లర్ మీదిగా ఉన్న రహదారిలో వీధి విద్యుత్ దీపాలు పూర్తిగా అంధకారంలో ఉన్నాయి,ఈ విషయంపై విద్యుత్ ఉన్నత అధికారులను సంప్రదించగా విద్యుత్ వీధి దీపాలు కేవలం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉంటుంది వారి వివరణ అందించారు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో రోడ్ల మీదికి పాములు,తేళ్లు,వంటి విషపూరితమైవి వచ్చే అవకాశం ఉంది కాబట్టి నందికొండ మున్సిపల్ అధికారులు హిల్ కాలనీ,పైలన్ కాలనీలో ఉన్న విద్యుత్ విధి దీపాలు మ-రమ్మత్తులు చేయించి సకాలంలో అందుబాటులో తీసుకురావాలని పట్టణ ప్రజలు కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## యూఎన్ హెచ్ఎస్‌సి యూనివర్సిటీ నుంచి చిలుకు స్వామికి హానరరీ డాక్టరేట్ అవార్డు



ఆలేరు, జులై 27(ప్రజా జ్యోతి) : రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ, పక్క సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన చిలుక స్వామి 2025 సంవత్సరం డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డులో భాగంగా యూఎస్ హెచ్ ఎస్ సి యూనివర్సిటీ వారు హానరరీ డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన చిలుకు స్వామి సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లో ట్రాక్ మేన్‌గా విధులు నిర్వర్తిస్తూ, ఎస్ సి ఆర్ ఈ సి సి ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడి, నిస్వార్థంగా కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు గమనించి, 2025 సంవత్సరం డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ. అందుకున్నారు చిలుకు స్వామి 2006లో గ్రామంలో మిత్ర యువజన సంఘం స్థాపించి, ఎయిడ్స్ అవగాహన శిబిరాలు, శ్రమదానం, రక్తదాన శిబిరాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన సేవలు యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు గారు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు స్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని వారు అభిప్రాయపడ్డారు.

# కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**జిల్లా, మండల నేతల సమక్షంలో**
**ఏకగ్రీవ ఎన్నికలు**
**రాష్ట్ర నాయకులు నుండి ఎన్నిక పత్రం**
**అందుకుంటున్న సుధీర్ కుమార్**



ఆలేరు, జూలై 27 (ప్రజా జ్యోతి) : ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో, ఆదివారం జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో-కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో-కన్వీనర్ జీవిలికపల్లి సత్యనారాయణ సమక్షంలో జీవిలికపల్లి విష్ణు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా, విజ్జగిరి హర్షవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా కన్వీనర్ గా ఎన్నికైన గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం ఐక్యతతో ముందుకు సాగాలి. పూర్వీకులు సాగించిన సంప్రదాయ వృత్తులను కాపాడుతూ, భవిష్యత్ తరాలకు వాటి విలువను పరిచయం చేయాలి. సంఘ కార్యాచరణలు మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్జగిరి లక్ష్మీనారాయణ, గంగదారి సత్తయ్య, గంగదారి పరమేష్ (పెద్ద), గంగదారి పరమేష్ (చిన్న), గంగదారి సాయికిరణ్ తదితరులు పాల్గొని సంఘ ఐక్యతకు మద్దతు తెలిపారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

**కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం**

**నేటి యువత కాలం ను ఆదర్శంగా తీసుకోవాలి**

కోదాడ టౌన్, జూలై 27 ( ప్రజా జ్యోతి) : భారత దేశ శాస్త్ర సాంకేతిక రంగాలకు విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం కలాం వర్ధంతి సందర్భంగా విజయీభవ ట్రస్ట్, స్వర్ణ భారతి ట్రస్ట్, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రజ్ఞుడు అని రాష్ట్రపతిగా అన్ని వర్గాల ప్రజల మన్ననలను అందుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న గొప్ప వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలామ్ అని అన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటనారాయణ, ట్రస్ట్ సభ్యులు చారుగండ్ల రాజశేఖర్, యాదా సుధాకర్, పందిరి సత్యనారాయణ, వెంపటి వెంకటనారాయణ, వెంపటి ప్రసాద్, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, పత్తి నరేందర్, మహంకాళి సత్యనారాయణ, స్వామి శ్రీనివాసరావు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నాంపల్లి,జులై 27(ప్రజాజ్యోతి):మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తవిటి పెద్ద లక్ష్మమ్మ మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,మనోధైర్యం కల్పించారు .అనంతరం లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వీరితో పాటు మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, మారగోని యాదయ్య, గడ్డి పుల్లయ్య, తవిటి సైదయ్య, కొమ్ము రామస్వామి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు

**యూత్ కాంగ్రెస్ నాయకులు**



మిర్యాలగూడ, జులై 27, (ప్రజాజ్యోతి) : తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పై అసత్య,నిరాధారమైన ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పైమిర్యాలగూడ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజరుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్నాయకులు ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా అజారుద్దీన్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యల ను ఖండిస్తున్నామన్నారు.దమ్ముంటే తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండినిరూపించాలని, లేనిపక్షం లో తెలంగాణలో ఎక్కడికి వెళ్లిన అడ్డుకుంటామ ని హెచ్చరించారు.తెలంగాణ రాష్టంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం, బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాల వారిని అభివృద్ధి చేస్తుందన్నారు. అభివృద్ధినీ చూసి ఓర్వలేక ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తూకాలయాపన చేస్తున్నాడ న్నారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నువ్వు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనితెలంగాణ ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ పర్వేజ్ ఖాన్,ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్ చౌదరి, ఉపాధ్య క్షుడు నామ అజయ్, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి, ఉపాధ్యక్షులు నాగు నాయక్, సల్మాన్, సతీష్ నాయుడు, మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు చింతకా యల సురేష్ యాదవ్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అశోక్, అజయ్, వేములపల్లి మండల ఉపాధ్యక్షుడు చంటి, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యలు తీర్చేందుకు కృషి

**విద్యార్థులకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**పలు సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలలో ఆకస్మిక తనిఖీలు**





మిర్యాలగూడ, జులై 27 (ప్రజాజ్యోతి) : ఒక్క ఫోన్ కాల్ కొట్టండి... మీ ముంగిట వాలిపోయి మీ సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానంటూ.... విద్యార్థులకు భరోసా కల్పిస్తున్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ). నియోజక వర్గంలోని పలు గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలతో అధికారులను హడలెత్తిస్తూనే, స్థానికంగా ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్నారు. తెలుసుకున్న సమస్యలను పరిష్కరించేందుకు అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, అవసరమున్న చోట ప్రత్యేక నిధులను కేటాయిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు, రైస్ మిల్లర్స్ తోడ్పాటుతో ఇప్పటికే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలు, పరీక్షా సామాగ్రి, కనీస సౌకర్యాల కల్పన పెద్ద ఎత్తున చేపట్టారు. ముఖ్యంగా బాలికల పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలలో తనిఖీలు చేస్తూ విద్యార్థులకు కొండంత భరోసా నింపుతున్నారు. గత మూడు రోజులుగా నియోజకవర్గంలోని దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ మండలాలలో పలు విద్యాలయాలలో తనిఖీలు నిర్వహించి పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పరిస్థితులను వినియోగించుకుని చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, తల్లిదండ్రులతో పాటు మిర్యాలగూడ నియోజకవర్గానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి) : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బిఆరెస్ నాయకులు మొగిలిపాక ఎల్లస్వామి నానమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ సర్పంచ్ బండి కృష్ణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఐదువేల రూపాయలు అందజేశారు. అలాగే మాజీ ఎంపీటీసీ మొగిలిపాక సంతోష్ బిఆరెస్ సీనియర్ నాయకులు ఎర్ర చిన్న శంకరయ్య,ఉడుతల వాసుదేవ్, రెవల్లీ అశోక్,మొగిలిపాక యాదగిరి, మొగిలిపాక మహేష్, మొగిలిపాక ఇస్తారి, మొగిలిపాక శ్రీను తదితరులు పరామర్శించారు.

## కలాం యువతకు ఆదర్శప్రాయుడు

మిర్యాలగూడ, జులై27 (ప్రజాజ్యోతి) : మాజీరాష్ట్రపతి,శాస్త్రవేత్త, మిస్సైల్ మేన్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ జాడిరాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజులు అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలోని మేరెడ్డి రాంచంద్రా రెడ్డి గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి మాట్లాడారు. ప్రపంచ మేధావి గా,మిస్సైల్ మెన్ గా అనేక రకాల అత్యాధు నిక టెక్నాలజీ కలిగిన ఆయుధాలను తయారు చేయించి దేశానికిఅందించారని చెప్పారు. అబ్దుల్ కలాం నిత్య విద్యార్థిగా అనేక అంశాలు తెలుసు కొని యువతను సన్మార్గంలో నడిపించారని గుర్తుచేశారు.దేశవిదేశాలలో నూతన విధానాలు, ఆవిష్కరణలు చేసి యవత సర్వతో ముఖాభి వృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి జక్క నాగేశ్వర్ రావ్ యాదవ్, బీసీ నాయకులు నేతినేటి వెంకన్న యాదవ్,



శ్రీను నాయక్, దుర్గయ్య, అనిల్, సునీల్, సైదులు, రవి, శివ చరణ్ రెడ్డి, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కులంపై నేతల వ్యాఖ్యలు దారుణం

**వేమూరి సురేష్ ప్రధాన కార్యదర్శి**
**కాకతీయ కమ్మ సేవా సమితి కోదాడ**

కోదాడ టౌన్ ,జూలై 27 (ప్రజా జ్యోతి) : కోదాడ పార్లమెంట్ సభ్యులు సి.యం.రమేష్ తమ ప్రెస్ మీట్ లో కేటీ ఆర్ కమ్మ వారిని ఉద్దేశించి అన్నారని కొన్ని వ్యాఖ్యల ను వెల్లడించారు. కేటీ ఆర్ కమ్మ వారిని ఉద్దేశించి అలాంటి వ్యాఖ్యలు అని ఉంటే ఆ వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నాను. కమ్మ వారు వ్యాపార, వ్యవసాయ రంగాల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కీలక భూమిక పోషిస్తున్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధి కి ఇతోధికంగా సహాయపడుతున్నారు. సమాజం లోని అన్ని వర్గాల ను కలుపుకుపోతూ తమ వ్యాపారం మరియు ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు .అలాంటి కమ్మ వారి పై మీ చౌకబారు మాటలు రాష్ట్ర వ్యాప్తంగా కమ్మ వారి ని ఎంతో బాధించాయి. ఇకనైనా మీరు మీ వ్యవహార సరళి మార్చుకోండి. తెలుగు రాష్ట్రాల లో ఇక్కడ మీరు , అక్కడ జగన్ మోహన్ రెడ్డి ఇలా కులాలను టార్గెట్ గా రాజకీయాలు చేసి రాజకీయ రంగ హుందాతనాన్ని దెబ్బ తీస్తున్నారు. సమాజం లో అన్ని వర్గాల ను గౌరవిస్తూ హుందాగా వ్యవహరించండి. మీ రాజకీయాలు కోసం సమాజం లో విద్వేష వాతావరణం సృష్టించకండి. పార్టీ నేత గానే కాదు, ఒక ప్రజా ప్రతినిధి గా ఉన్న మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావటం ఎంతో దురదృష్టమైన విషయం. సమాజం లో అన్ని వర్గాల ను సమభావన తో చూడటం అలవరుచుకోండి . రాష్ట్ర వ్యాప్తంగా



ఉన్న ఇతర నాయకులకు ఆదర్శ గా ఉండాల్సిన మీరు ఇలా వ్యవహరించటం తగదు. మీ ప్రసంగాల్లో కులాలపై అనవసరంగా వ్యాఖ్యలు చేయటం ఇకనైనా మానుకోండి.

## ప్రేమకు మరో రూపం అమ్మ... నాన్నకు మరో రూపం మమకారం

**జీవితంలో త్యాగం చేసేది నాన్న..**
**జీవితాన్నే త్యాగం చేసేది అమ్మ**
**సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదు**

నాంపల్లి, జులై 27(ప్రజాజ్యోతి) :అమ్మలోని ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆదర్శం, కమ్మదనం తీయదనం, అంతులేని ప్రేమ గొప్ప అనుభూతిని కలిగిస్తాయి. నాన్నలోని హుందాతనం, ధైర్యం, భద్రత, మమకారం, భరోసా, మార్గదర్శి, ఆధారం, కోపం, విడదీయలేని బంధం, జ్ఞానం, పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం ప్రణాళికలు రచించేవాడే నాన్న. ఈ లోకంలో మంచివాళ్లు, చెడ్డవాళ్ళు ఉండొచ్చు.. కానీ ఎంత వెతికినా ప్రేమలేని అమ్మ, బాధ్యతలేని నాన్న ఉండరు. మన సంతోషం కోసం తల్లిదండ్రుల కోరికలు చంపుకొని మన ఆనందంలోనే వారి ఆనందాన్ని చూసుకునేవారే తల్లిదండ్రులు. జీవితంలో త్యాగం చేసేది నాన్న... జీవితాన్నే త్యాగం చేసేది అమ్మ..ఇంత గొప్ప మనసున్న తల్లిదండ్రులకు ఏమిచ్చినా తక్కువే.. తల్లిదండ్రులకు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆలోచనలు, అనుభవించే బాధలు పిల్లలకు తెలియకుండా ఎన్నో ఉంటాయి. పిల్లల ప్రవర్తన, భవిష్యత్తు, ఆరోగ్యం, విద్య, వైద్యం , శారీరకంగా మానసికంగా పిల్లల ఎదుగుదలకు వారి భవిష్యత్తుకు ఎన్నో రకాల బాధలతో కూడిన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. కానీ నేటి తరం పిల్లలు తమ తల్లిదండ్రుల ఆలోచన విధానాలకు అనుగుణంగా నడుచుకుంటున్నారు.కొంతమంది పిల్లలకు తల్లిదండ్రుల, గురువుల, పెద్దల పట్ల గౌరవం లేకపోవడం, చెడు వ్యసనాలకు అలవాటు పడడం.. ఈనాడు ఫ్యాషన్ గా మారింది. పిల్లలు, విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ ప్రాణాలను, భవిష్యత్తును కోల్పోతూ తమ కళ్ళ ముందు వారు ఆరోగ్యం నశించిపోతుంటే చూడలేక బాధ.. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల అమ్మ ఆప్యాయత, అనురాగాలు, నాన్న మమకారాలు పిల్లలకు చిన్నప్పటినుండే తెలియజేయాలి.

## కట్ట మైసమ్మ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన



భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి) : పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నూతన ఆలయ కోసం ఆదివారం రోజున వేదపండితుల మంత్రోచ్చారణలతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లి విగ్రహం కోసం తాత్కాలిక గుడిని ఏర్పాటు చేసి సాంప్రదాయ పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకవర్గం వివిధ కుల సంఘాలు రాజకీయ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మత్స్యగిరి గౌడ్

ఆత్మకూర్ ఎం, జూలై 27(ప్రజాజ్యోతి) : ఆత్మకూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా రాగటి మత్స్యగిరి గౌడ్ నియమిస్తూ ఆదివారం రోజున నియామక పత్రం అందజేసిన మండల ప్రబారి యాదగిరి రెడ్డి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బన్న మురళీధర్ రెడ్డి బొబ్బలి ఇంద్రారెడ్డి సోమ నరసయ్య మల్లారెడ్డి మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్



మల్లేపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి) : మల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి పంక్షన్ పీఏ పల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల వెంకటేష్ హారిక గారి కుమారుడు దేవాన్స్ పుట్టినరోజు వేడుకలలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్, రాము నాయక్,వెంకటయ్య, దేనా, నరేష్, ప్రసాద్, వినోద్, సతీష్,భావిందర్ రెడ్డి, శివ రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సందీప్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



నార్కట్ పల్లి, జూలై 27 (ప్రజా జ్యోతి): ఇటీవల అకాల మరణం తోమృతి చెందిన మేదరి సందీప్ కుటుంబ సభ్యులను నార్కట్పల్లి పట్టణానికి చెందిన నాయకులు పరామర్శించి వారి కుటుంబసభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అందజేసిన వారిలో మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, బాణాల భాస్కర్ రెడ్డి, పుల్లెంల మహేష్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, మే రెడ్డి శంకర్ రెడ్డి, వడ్డే గోని రామలింగం, అల్బుబెల్లి నర్సిరెడ్డి, కొప్పు ప్రవీణ్, అంజన్ కుమార్ ఉన్నారు.

## 31న ఉచిత మెగా వైద్య శిబిరం

**కోదాడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**మేనేజింగ్ డైరెక్టర్ శెట్టి రవికుమార్**




కోదాడ టౌన్, జూలై 27 (ప్రజా జ్యోతి) : ఈనెల 31న శ్రీరామచంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ శెట్టి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం రోజు ఓపీలు ఫ్రీగా చూడబడతాయని తెలిపారు. ల్యాబ్ టెస్టులపై 20 శాతం డిస్కౌంట్ ఉంటుందని అన్నారు. పద్మజ డయాగ్నిస్టిక్ సెంటర్ ల్యాబ్, ఈసీజీ సౌకర్యం కలదని తెలిపారు. పూర్తి విశాలమైన హాస్పిటల్ బిల్డింగ్ స్కానింగ్ సౌకర్యం కలదని పేర్కొన్నారు. పేషంట్లపై ఎల్లప్పుడూ డాక్టర్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఉచిత మెగావైద్య శిబిరాన్ని కోదాడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

**మహాసభ గోడ పత్రికలను విడుదల చేసిన**
**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



మిర్యాలగూడ, జులై 27 (ప్రజాజ్యోతి) : దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఆగస్టు 7వ తేదీన ప్రకటించిన సందర్భంగా గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.గోవా యూనివర్సిటీలో జరిగే మహాసభకు సంబంధించిన గోడ పత్రికలను ఆదివారం విడుదల చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకువిద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని,దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కి పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథం తో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దు-ర్గయ్య,దోనేటి శేఖర్,మహేష్ కుమార్ హరి, నవీన్, ఆదిత్య, శివశంకర్,నాగరాజు,చంటి అంజి,రాజు, లోకేష్, అఖిల్,శివ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



సంస్థాన్ నారాయణపురం, జూలై 27, (ప్రజాజ్యోతి) : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకుడు సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని గ్రంథాలయంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం నాడు నాటి దెబ్బలు తిన్నామన్నారు. ఎన్నో కేసులు నిర్బంధాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 30 వేల పింఛన్, పిల్లలకు ఉచిత విద్య, ఉచిత ఆరోగ్య కార్డులు వంటి పలు హామీలను ఇచ్చినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు శ్రీరాముల నరసింహ, గుర్రాల పరమేష్, తెలంగాణ బిక్షం, దేప విప్లవ రెడ్డి, రాచకొండ గిరిబాబు, కోతి మాధవరెడ్డి, గుండమల శ్రీనివాసులు ఆర్చ రాజేందర్, యాదగిరి, గుజ్జుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



చండూరు జులై 27 ( ప్రజా జ్యోతి): చండూరు శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయం వద్ద చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా మొగుదాల పెద్ద దశరథ గౌడ్, నల్ల సత్యనారాయణ గౌడ్, తండు వెంకట్ గౌడ్, బోడ శీను గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మొగుదాల శేఖర్ గౌడ్, కోశాధికారి బొల్లపెల్లి రాజు గౌడ్, సహాయ కార్యదర్శి గురుజ నాగరాజు గౌడ్, చండూరు గౌడ సంఘం యూత్ అధ్యక్షుడిగా మొగుదాల ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం సలహాదారు కమిటీ పాలకూరి కిరణ్ గౌడ్, పాలకూరి శీను గౌడ్, మోగుదాల వెంకటేశం గౌడ్, మాధగోని ఆంజనేయులు గౌడ్, సరికొండ రమేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, బోయపల్లి రోషయ్య గౌడ్, చనగాని పెంటయ్య గౌడ్, బోడ రామలింగయ్య గౌడ్, నకర కంటి బిక్షమయ్య గౌడ్, మాద బుచ్చయ్య గౌడ్, బొమ్మగాని అనంతరం రాములు గౌడ్, చెనగాని అంజయ్య గౌడ్, పాలకూరి జంగయ్య గౌడ్, బోడ నరసింహ గౌడ్, మోగుదాల వెంకన్న గౌడ్, మోగుదాల శీను గౌడ్,యాదయ్య గౌడ్, ఎల్లయ్య గౌడ్, గౌడ పెద్దలు, గౌడ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాన్ కి బాత్ ప్రోగ్రాంన్ని వీక్షించిన బీజేపీ నాయకులు



చండూరు జులై 27 ( ప్రజా జ్యోతి) :ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమం చండూరు మున్సిపాలిటీ లోని లక్కినేనిగూడెం 219 వ బూత్ లో బూత్ అధ్యక్షుడు కారింగు రాజు ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శిలు భూతరాజు స్వామి, సామ వెంకట్ రెడ్డి, కారింగు శంకరయ్య, చొప్పరి సత్తయ్య, పిట్ట ధర్మయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి



తుంగతుర్తి, జులై 27, (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన గ్రౌం డ్‌లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు. ఆదివారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఈగ నాగన్న ఆధ్వర్యంలో రణభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సీతయ్య మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవం తం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బండారు దయాకర్ ,ఓరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి ఈగ లక్ష్మయ్య ,గోపారపు సత్యనారాయణ ,మా శెట్టి వెంకన్న ఓరుగంటి అశోక్, ఇరుకుల రాజేంద్రప్రసాద్ ఓరుగంటి సుభాష్, తల్లాడ శ్రీను, తల్లాడ నారాయణ ,బుద్ధ వీరన్న , బండారు నాగన్న, కాసం రాములు ఈగ సత్తయ్య, తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

మల్లం మహేష్ – డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి
అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై, ప్రోత్సహిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
పుల్లెంల శ్రీకర్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



చండూరు జులై 27 ( ప్రజా జ్యోతి): డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ , లోన్ యాప్ లను అరికట్టాలని నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర చండూరు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన స్వాగత సభలో ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రోజురోజుకు గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగిపోతుందన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ల ద్వారా లక్షల రూపాయలు పోగొట్టుకొని అనేక కుటుంబాలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. యువత ఎక్కువగా వీటికి బానిసలుగా మారుతున్నారు. కావున ప్రభుత్వాలు వీటిని పూర్తిగా అరికట్టాలన్నారు. గంజాయి డ్రగ్స్ మనిషిని విచక్షతను కోల్పోయే విధంగా చేస్తుంది. ఆ మైకంలో అనేక నేరాలు చేస్తున్నారు. యువత చెడు దారి పట్టకుండా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పెంపొందించాలన్నారు. ఆటలకు అధిక నిధులు కేటాయించాలన్నారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ మాఫియా నిర్మూలించాలి. నకరేకల్ లో ప్రారంభమైన సైకిల్ యాత్ర నాలుగవ రోజు గట్టుప్పల్ మండలానికి చేరుకుందన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తీసుకునే వారిని, రవాణా చేసే వారిని గతంలో పోలీస్ శాఖ వారు కొంతమందిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడము, చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్న వారిపై కూడా చర్యలు ఉండాలని తమ పిల్లలు ఏం చేస్తున్నారు. అనేటటువంటి పర్యవేక్షణ కూడా ప్రతి తల్లిదండ్రులకు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి బెట్టింగ్లకు వెళ్లకుండా తన జీవితాలను కాపాడుకొని మంచి మార్గంలో నడవాలని కోరారు. ఈ సైకిల్ యాత్ర సభ్యులు వడ్డగాని మహేష్ , గుండాల నరేష్, రాజేష్, చంద్రశేఖర్, పగిళ్ల సాయి తేజ, రాజేష్, గోపి, మండల ఉపాధ్యక్షులు రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయండి

ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు




మునగాల జులై 27 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని వాసవిభవన్ లో ఆగస్టు 3న (ఆదివారం) హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగాల మండల కేంద్రంలో ముందస్తుగా నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు మునగాల మండల ఆర్య వైశ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు పోతుగంటి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, చిలంచర్ల ప్రభాకర్,గరిన కోటేశ్వరరావు,వంగవీటి గురుమూర్తి, పివిడి ప్రసాద్, చలపతి, మంగేష్, చెక్క కిషోర్, గన్న వెంకన్న, మణికంఠ, శ్రీను, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

బిఆర్ఎస్ లో చేరిన వివిధ పార్టీల యువకులు
బిఆర్ఎస్ నాయకుడు బూడిద దేవేందర్ రెడ్డి

చౌటుప్పల్, జులై 27 ( ప్రజా జ్యోతి ) స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు బూడిద దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం దేవలమ్మ నాగారంలోని వివిధ పార్టీల చెందిన పలువురు యువ నాయకులను పార్టీ కండువా కప్పి బూడిద దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దేవలమ్మ నాగారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారం తో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యకర్తల కృషితో పార్టీ బలోపేతం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు పార్టీ పట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలం సెక్రటరీ ఎన్నిక

దేవరకొండ మండలం సెక్రటరీగా వైదోని వంపు నల్లగాసు కృష్ణయ్య యాదవ్
నియామక పత్రాన్ని అందజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, జులై 27 (ప్రజా జ్యోతి) : జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మండలం సెక్రెటరీగా ఎన్నికైన వై ధోని వంపు కు చెందిన నల్లగాస్ కృష్ణయ్యకు దేవరకొండ మండలం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరియు సామాజికవేత్త ,చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బాధ్యతను మీకు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే బీసీ సంక్షేమ సంఘం కోసం ఎల్లవేళలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు

బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మండలం సెక్రెటరీగా ఎన్నికైన నల్లగాసు కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి ఒక్క బీసీని కలుపుకుంటూ పోతూ బీసీ సంక్షేమ ఎదుగుదలకు కృషి చేస్తానని వారు అన్నారు. నా ఎన్నికకు మరియు నా మీద నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అన్ని గ్రామాల్లో బీసీ కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ, 42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ బీసీల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చోళ్ళేటి భాస్కర చారి , వరికుప్పల శ్రీను ఆర్మీ , పున్న వెంకటేష్ నేత, అప్పం వీరయ్య, గండూరి లక్ష్మణ్, రెడ్డి కోటేశ్వరరావు,ఏటెల్లి శ్రీశేలం యాదవ్, దుడ్డు దశరథ, . శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## హుస్సేనమ్మకు నివాళులు అర్పించిన పలువురు బిజెపి నాయకులు

కోదాడ, రూరల్ జూలై 27 (ప్రజా జ్యోతి) : కుటుంబంలో తల్లిని తల్లిని కోల్పోతే ఆ కుటుంబం ఎంతో బాధలో ఉంటదని పలువురు బిజెపి నాయకులు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో బూత్ అధ్యక్షులు సురేంద్ర బాబు అమ్మ హుస్సేనమ్మ ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో చనిపోయినారు ఆదివారం ఆమె దశదినకర్మలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు తల్లి చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.వారి కుటుంబానికి బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరగని రాధాకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గాదరి పుల్లారావు, మల్లెబోయిన వెంకటేష్ బాబు, స్థానిక బిజెపి నాయకులు ఏసుబాబు, పున్నారావు, శివ రెడ్డి, గ్రామ–స్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాలుగోవ మహాసభలను జయప్రదం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్



ఆలేరు, జూలై 27(ప్రజా జ్యోతి) : ఈనెల 29న వలిగొండలో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ నాలుగోవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోతు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మహాసభల్లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాటి పరిష్కారానికి ఉద్యమించనున్నట్టు తెలిపారు. అన్ని ప్రాంతాల నుండి పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో మహాసభలకు తరలివెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బుజ్జి శంకరయ్య, పోతే భవాని, యాట ఉపేందర్, యాదమ్మ, బోయిన రవి, సరిత, మహేందర్, ప్రశాంతం, తెడ్డు ఆంజనేయులు, చౌడబోయిన పరశురాములు, జంగ సరల చింతల నీలమ్మ, గిరబోయిన స్వామి, ఉదయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి



బొమ్మలరామారం, జూలై 27 (ప్రజాజ్యోతి) : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ గుడికందుల యాదగిరి కుమారుడు గుడికందుల నరేష్ చారి మరణించారు ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అనంతరం శనివారం భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహేందర్ రెడ్డి తల్లి మ–రణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వారితో మాజీ ఉపసర్పంచ్ దండు యాదగిరి, కాశ్యమైన ఓం ప్రకాష్, నాయిని ఆంజనేయులు, దండు ప్రభాకర్, కాశమైన కనకరాజు పాల్గొన్నారు.

# కప్పింగ్ థెరపీతో రోగాలన్నీ మటుమాయం

ఎంతో ఆరోగ్యంగా ఉండే వైద్యం
కండరాల నొప్పి,
ఇతర రకాల నొప్పులను తగ్గించడం
డాక్టర్ పసిహా హాల్ తన్వీర్




నల్గొండ, జులై 27 (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ కు చెందిన హల్ థాయిద్ క్లినిక్ వారు ఆదివారం నల్లగొండ పట్టణ కేంద్రంలోని మన్యంచల్క బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్లో వైద్య శిబిరం నిర్వహించి హిజామా కప్పింగ్ థెరపీ ద్వారా నొప్పులు నివారణకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసిహా హాల్ తన్వీర్ మాట్లాడుతూ... పురాతన కాలంగా ఎంతో ఆరోగ్యంగా ఉండే వైద్యం నిజామా కండరాల నొప్పి శ్వాసకోశ సమస్యలు జీర్ణ రుగ్మతలు చర్మ సమస్యలతో అలాగే ఎన్నో విధాలుగా నయం కానీ జబ్బులు కూడా ఈ ప్రకృతి వైద్యం ద్వారా వేడి, బిపి, షుగర్ ,థైరాయిడ్ లాంటి వ్యాధులు న్యాయమవుతాయి అని డాక్టర్ పసిహా పేర్కొన్నారు. ఈ వైద్యం ఎంతో సాంప్రదాయకంగా హిజ మా థెరపీ వెన్నునొప్పి ,మెడనొప్పి, కండరాల నొప్పి , ఇతర రకాల నొప్పులను తగ్గించడంలో ఎంతో సహాయపడుతుందని రక్త ప్రసరణ కూడా మెరుగు పడుతుందని అన్నారు. అదేవిధంగా కండరాల విశ్రాంతి కొరకు ఇది కండరాల దృఢత్వాన్ని తగ్గించడం లో కదలికలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది అలాగే రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో కప్పింగ్ థెరపీ చాలా బాగా ఉపయోగపడుతుంది. బాడీలో కొలెస్ట్రాల్ నరాల నొప్పులకు కూడా ఎంతో దోహదపడుతుంది. జీర్ణ సమస్యలు మరియు అనేక సమస్యలు కూడా ఈ చికిత్స ద్వారా నయం అవుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ పటేల్ మహమ్మద్ హమాద్ మహమ్మద్ ఖలీల్ ఆఫీజ్ జాక్రియా నిజమా థెరపిస్ట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడు మోజులో పడి రెండేళ్ల బాబుని వదిలిన కసాయి తల్లి

బాలుని కాపాడి తల్లిదండ్రులకు అప్పగించిన టూ టౌన్ పోలీసులు



నల్గొండ జులై 27 (ప్రజా జ్యోతి) : హృదయం కలిచివేసిన ఘటన చోటు చేసుకుంది. తల్లి నిర్లక్ష్య%శీ%తో వదిలివేయబడిన రెండేళ్ల బాలుడు ధనుష్ ను సురక్షితంగా రక్షించి తల్లిదండ్రులకు అప్పగించిన నల్గొండ టూ టౌన్ పోలీసులు. టూ టౌన్ ఎస్సై ఎర్ర సైదులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏడుస్తూ ఒంటరిగా ఉన్న చిన్నారిని గుర్తించిన ఆర్టీసీ సిబ్బంది ఆదివారం తక్షణమే టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే టూ టౌన్ ఎస్.ఐ సైదులు తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని ఈ కేసును రెండు గంటల్లో చేదించి తగిన ఆధారాలతో విచారణ ప్రారంభించారు. సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి బాలుడిని బస్టాండ్‌లో వదిలి. ఆ తల్లి ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన తన లవర్ బైక్ పై వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే తల్లిదండ్రులను గుర్తించి పిలిపించగా, వారితో సుదీర్ఘ కౌన్సిలింగ్ నిర్వహించి, చట్టబద్ధంగా బాలుడిని తిరిగి బాలుడి తండ్రి వేణు మరియు నానమ్మ అండాలు కు అప్పగించారు. ఈ కేసును చేదించిన వారిలో టూ టౌన్ పోలీసులు శ్రీనివాస్, బాలకోటి లు ఉన్నారు. ఈ ఘటనపై నల్గొండ జిల్లా పోలీసులు, ప్రజలు, శిశు సంక్షేమ సంస్థలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి. టూ టౌన్ పోలీసుల స్పందన వలన ఒక బాలుడి భవిష్యత్తును కాపాడబడ్డదని జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు



భూదాన్ పోచంపల్లి, జులై 27 (ప్రజాజ్యోతి) : మున్సిపాలిటీ పరిధిలోని బసవలింగేశ్వర స్వామి కాలనీలో ఆదివారం రోజున భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బసవ లింగేశ్వర స్వామి కాలనీ గౌరవ సలహాదారులు శెట్టి శ్రీనివాస్ అధ్యక్షులు కొమ్ము లక్ష్మణ్ గౌరవ అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం ప్రధాన కార్యదర్శి వేముల ఎలంధర్ ఉపాధ్యక్షులు గోదాస్ నరసింహ సహాయ కార్యదర్శి గుండు సత్యనారాయణ డైరెక్టర్లు బొమ్మ వెంకటేశం చెక్క కృష్ణ వలందాస్ రమేష్ గాజుల కళమ్మ మహిళలు పాల్గొన్నారు.

## భూభారతిలో నిమగ్నమైన రెవెన్యూ అధికారులు

సెలవు రోజులోను
కార్యాలయానికి రెవెన్యూ సిబ్బంది

అనంతగిరి, జులై27(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవిన్యూ భూ భారతి సదస్సులో దరఖాస్తులు భారీగా రావడంతో రెవిన్యూ అధికారులు, సిబ్బంది నోటీసులను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వందల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో వాటిని పరిశీలించి ఆన్లైన్ చేయడం, ఆన్లైన్ చేసిన దరఖాస్తులకు నోటీసులు తయారు చేసేందుకు గత కొన్ని రోజుల నుండి తాసిల్దార్ తో పాటు



సిబ్బంది రాత్రి 9 గంటల వరకు కార్యాలయంలో పనిచేస్తున్నారు . ఆదివారం సెలవు రోజుల్లోనూ రెవిన్యూ సిబ్బంది విధులకు హాజరవుతున్నారు భూభారతి దరఖాస్తులను పూర్తి చేసేందుకు రెవిన్యూ అధికారులు, సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు రైటప్ :అనంతగిరిలో ఆదివారం సైతం భూభారతి పనుల్లో నిమగ్నమైన రెవెన్యూ అధికారులు

## ఎస్వీకె గ్రాండ్ ను ఆదరించాలి

దుబాయ్ షేక్ మహమ్మద్ అల్ గఫారీ



చివ్వెంల జులై 27(ప్రజా జ్యోతి):చివ్వెంల మండలం దురాజ్ పల్లి గ్రామ పంచాయతీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీకె గ్రాండ్‌ను దుబాయ్ షేక్ మహమ్మద్ అల్ గఫారీ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నిమ్మనగోటి వెంకటేశ్వర్లు సరిత మాట్లాడుతూ ఎస్వీకె గ్రాండ్ నందు బ్యాంకెట్ హాల్,త్రీ డీ సెట్టింగ్స్‌తో కూడిన బేబీ స్టూడియో,లగ్జరీ రూమ్స్,మైనో యాప్ ద్వారా ఫుడ్ డెలివరీ సౌకర్యం కలదన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన తమ హోటల్ ను ఆదరించి తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్, లింగన్న,అశోక్,కావ్య తదితరులు పాల్గొన్నారు.

# జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ప్రారంభం

కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాలి
మొదటి ఐదు రోజులలో
రూ.39,999కే ఎలక్ట్రికల్ స్కూటీ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 27(ప్రజాజ్యోతి):కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో ఎల్ఐసి ఆఫీసు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ఆర్ గ్రీన్ మోటార్స్ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.దీనిలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచాలన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల వల్ల ఖర్చు,ఇంధన ఆదాతో పాటు కాలుష్య నివారణకు కృషి చేసినట్లు అవుతుందన్నారు. అనంతరం జెఎస్ఆర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ ఫౌండర్ అండ్ సీఈవో పాశం జనార్ధన రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద ఎనిమిది రకాల కంపెనీలకు చెందిన 40 మోడల్స్ ఎలక్ట్రికల్ బైకులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సబ్సిడీని పొందే ఎలక్ట్రికల్ బైక్ లు కూడా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.ప్రముఖ కంపెనీలైన రివోల్ట్, బ్యాటరీ మొబిలిటీ, కైనటిక్ గ్రీన్, డైనమో,గో ఇన్, ఐ ఓమీ, ఒకయా వంటి బ్రాండెడ్ ఎలక్ట్రికల్ బైకులు తమ వద్ద లభిస్తాయని తెలిపారు.ఎలక్ట్రికల్ బైక్ ల వల్ల తక్కువ విద్యుత్ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను ఆదా చేయవచ్చన్నారు.కాలుష్య నివారణలో ఎలక్ట్రికల్ వాహనాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు.రానున్న రోజుల్లో ఎలక్ట్రికల్ వాహనాలకే ఆదరణతో పాటు డిమాండ్ ఉందన్నారు.సూర్యాపేటలో తమ యొక్క ఐదవ బ్రాంచ్ ప్రారంభించామని తెలిపారు.గ్యారెంటీ,వారంటీతో తాము అందించే ఎలక్ట్రికల్ బైకులను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.నూతన షోరూం ప్రారంభం సందర్భంగా మొదటి ఐదు రోజులలో రూ.39999కే ఎలక్ట్రికల్ బైక్ అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాస్,నేరేడుచర్ల షోరూం ప్రొప్రైటర్ జూలకంటి జానారెడ్డి,సూపర్వైజర్ సాయికుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.